ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. యునెస్కో తాత్కాలిక జాబితాలో మన దేశానికి చెందిన మరో ఐదు కొత్త చారిత్రక ప్రదేశాలు చోటు దక్కించుకున్నాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు.

2. భారత నావికాదళం 2026 సంవత్సరానికి సంబంధించిన కమాండర్స్ రెండవ సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

3. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు

4. ఆసియా క్రీడల్లో మహిళల ట్రాప్ షూటింగ్ వ్యక్తిగత విభాగంలో నీరు ధండా స్వర్ణ పతకం సాధించారు.

-----------------------------

**SHEKHAWAT-UNESCO TENATIVE LIST**

యునెస్కో తాత్కాలిక జాబితాలో మన దేశానికి చెందిన మరో ఐదు కొత్త చారిత్రక ప్రదేశాలు చోటు దక్కించుకున్నాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. దీంతో మన దేశం నుంచి జాబితాలో చేరిన ప్రదేశాల సంఖ్య మొత్తం 78కి పెరిగిందన్నారు. కొత్తగా చేర్చబడిన ప్రదేశాలలో బాగ్ గుహ్ చిత్రాల బౌద్ధ చిత్రకళలు, చంబల్ లోయ దేవాలయాల సమూహం, గుప్త కాలపు ఉదయగిరి గుహలు, గిన్నౌర్‌గఢ్ గిరిజన వారసత్వం ,సత్యాగ్రహ ప్రదేశాలు ఉన్నాయని . ఇవి భారత వారసత్వ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని

తెలిపారు. భారత నాగరికత వారసత్వాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించాలనే ప్రధానమంత్రి నరేంద్ర  మోదీ దార్శనికతను ఈ పురోగతి ప్రతిబింబిస్తోందని షెకావత్ పేర్కొన్నారు. దేశం యొక్క చారిత్రక, సాంస్కృతిక సంపదను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పడంలో ఈ గుర్తింపు ఎంతగానో దోహదపడుతుందని . ఈ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం ద్వారా భవిష్యత్తులో ప్రపంచ వారసత్వ హోదా లభించే అవకాశం మరింత మెరుగవుతుందిని మంత్రి తెలిపారు.

**NSD**

---------------------------

**NADDA-HEART DAY**

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి హృదయ సంబంధ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం, ,. సకాలంలో వైద్యం పొందడమ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం అన్నారు.

**NSD**

---------------------------

**SHIVRAJ-AGRI CONFERENCE**

నీటి లభ్యత, నేల తేమ ఆధారంగా పంటల  ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ ఇస్తూ.. రాష్ట్రాలు సమన్వయ ప్రణాళిక, శాస్త్రీయ అంచనా  క్షేత్రస్థాయి పర్యవేక్షణ ద్వారా రబీ సీజన్ ఏర్పాట్లను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన రెండు రోజుల జాతీయ వ్యవసాయ సదస్సు - రబీ అభియాన్ 2026లో మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో సాంప్రదాయ పద్ధతులకు బదులుగా డేటా ఆధారిత ప్రణాళిక, కేంద్ర-రాష్ట్ర సమన్వయం ఎంతో అవసరమన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో నెలకొన్న కరువు పరిస్థితులపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో దాదాపు మూడింట రెండు వంతుల ప్రాంతం కరువు ప్రభావానికి గురైందని, రాష్ట్ర ప్రభుత్వం అక్కడ కరువును ప్రకటించిందని, అలాగే కర్ణాటక కరువు పరిస్థితులను

ఎదుర్కొంటోందని చౌహాన్ తెలిపారు. వచ్చే నెల 3వ తేదీన కేంద్ర బృందం కర్ణాటకలో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, అదేవిధంగా మహారాష్ట్రకు కూడా ఒక కేంద్ర బృందాన్ని పంపుతామని మంత్రి చెప్పారు.

**S/B – SHIVRAJ SINGH CHOUHAN**

వరి సాగు తర్వాత ఖాళీగా ఉండే భూముల్లో పప్పుధాన్య, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని కోరారు. మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల ఖర్చులు పెరగడంతో పాటు నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. పంటల పరిస్థితి, విత్తనాల వృద్ధి, తెగుళ్ల బెడద వంటి అంశాలపై ప్రతి రాష్ట్రంలోనూ పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

**NSD**

---------------------------

**PM-SANSKRIT QUOTE**

ఉత్సాహం, ధైర్యం, ఓర్పు, పని చేసే సామర్థ్యం, జ్ఞానం , పరాక్రమం – ఈ ఆరు గుణాలు ప్రతీ వ్యక్తిలో వుండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఒక సంస్కృత సూక్తిని పంచుకుంటూ, ఈ గుణాలు ఉన్నవారికి దైవిక సహాయం లభిస్తుందని మోదీ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**BJP- MEETING**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన పార్టీ రాష్ట్రాల కొత్త ఇన్చార్జ్‌లతో ఈరోజు కీలక సమావేశం జరుగుతుంది. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యే ఈ భేటీలో.. రానున్న అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాల పనితీరుపై సమీకశిశుతున్నారు.

**NSD**

---------------------------

**GREEN HIGHWAYS**

దేశంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ 2014 నుండి ఈ ఏడాది మార్చి నాటికి దాదాపు 61 శాతం పెరిగి 91 వేల కిలోమీటర్ల నుంచి లక్షా నలభై ఆరు వేల కిలోమీటర్లకు చేరుకుందని

ప్రభుత్వం తెలిపింది. భారతదేశ జాతీయ రహదారుల నెట్‌వర్క్ పచ్చదనం పెంపుదలకు 2015లో తీసుకువచ్చిన గ్రీన్ హైవేస్ పాలసీ జాతీయ రహదారుల వెంబడి మొక్కలు నాటడానికి ఒక విధానాన్ని రూపొందించడానికి, వాయు కాలుష్యం , ధూళి ప్రభావాన్ని తగ్గించడానికి, అదే సమయంలో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ విధానాన్ని రూపకల్పన చేశామనీ ప్రభుత్వం తెలిపింది.

**NSD**

---------------------------

**SONOWAL-PARADIP PORT**

ఒడిశాలోని పారాదీప్ తీరంలో జరిగిన రసాయన నౌక ప్రమాదంలో వేగంగా రక్షణ చర్యలు చేపట్టి ప్రాణనష్టం నివారించిన పోర్టు సిబ్బందిని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ అభినందించారు. సోషల్ మీడియా పోస్టులో, మన దేశంలోని పోర్టులు సముద్ర భద్రత , పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాయని సోనోవాల్ తెలిపారు. ఆ నౌకలో 23 మంది సిబ్బందితో పాటు దాదాపు తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల పామ్ ఆయిల్ ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రధాన ఇంజిన్ వైఫల్యం , బాలాస్ట్ ట్యాంక్ వేగంగా నీటితో నిండిపోవడం వల్ల ఆ నౌక ప్రమాదకరమైన కోణంలో వంగిపోయింది, దీంతో ఆ నౌక ఆదివారం ఉదయం అత్యవసర సహాయం కోసం పిలుపునిచ్చింది.

**NSD**

---------------------------

**INDIAN NAVY- CONFERENCE**

భారత నావికాదళం 2026 సంవత్సరానికి సంబంధించిన కమాండర్స్ రెండవ సదస్సును ఈరోజు నుండి గురువారం వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో సీనియర్ నేవల్ లీడర్‌షిప్, ఆపరేషనల్, ఏరియా కమాండర్‌లు పాల్గొని సైనిక-వ్యూహాత్మక స్థాయిలో కార్యాచరణ సన్నద్ధతపై సమీక్షిస్తారని తెలిపింది.. ఈ రోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని నావికాదళంపై అంచనాలు, పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణల మధ్య ఇంధన భద్రతతో పాటు భారత్ సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో నావికాదళం పాత్రపై చర్చిస్తారని ఆ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**SC-CBSE**

6వ తరగతి విద్యార్థులకు మూడు భాషల విధానం నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని , సీబీఎస్ఈ ను సుప్రీంకోర్టు ఆదేశించింది. 7వ తరగతి విద్యార్థులకు కల్పించిన ఈ మినహాయింపును 6వ తరగతి విద్యార్థులకు కూడా వర్తింపజేయాలని కోర్టు సూచించింది. జాతీయ విద్యా విధానం-2020 , పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్-2023కి అనుగుణంగా సీబీఎస్ఈ ఈ నిర్ణయం తీసుకుంది.

**NSD**

---------------------------

**BHUPENDRA-PRAMAAN**

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థకు ప్రమాణ్' ధృవీకరణ పత్రాలను కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు అందజేశారు. సర్టిఫైడ్ అడవులు, అటవీ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానాన్ని పెంపొందించే లక్ష్యంతో అడవులు, కలప, ఇతర అటవీ ఉత్పత్తుల సర్టిఫికేషన్ కోసం రూపొందించిన జాతీయ ఆమోదం కలిగిన, వ్యవస్థ 'ప్రమాణ్' అని, ఈ సర్టిఫికేషన్ బాధ్యతాయుతమైన, అటవీ నరికివేత లేని కలప సేకరణ జీవనోపాధి కల్పన కోసం ఉద్దేశించిన అభివృద్ధి చెందుతున్న ప్రపంచ అవసరాలను తీర్చడానికి ఒక కీలక సాధనంగా మారుతుందని మంత్రి తెలిపారు. ఈ 'ప్రమాణ్' సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ భోపాల్ నిర్వహించింది.

**NSD**

---------------------------

**E20 PETROL**

E20 పెట్రోల్, దిగుమతులను తగ్గించడమే కాకుండా స్వయంసమృద్ధిని పెంచుతుందని ONGC ఎక్స్ ప్లోరేషన్ డైరెక్టర్ ఓం ప్రకాష్ సిన్హా తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో మాట్లాడుతూ... మన దేశంలో ఇంధన అవసరాలు అత్యధికంగా

పెరుగుతున్నాయని, పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో విదేశీ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు దేశాలు ప్రయత్నిస్తున్నాయని సిన్హా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇంధన సమస్యలు, పరిష్కారాలపై చర్చించడానికి IEW ఒక వేదిక అని వెల్లడించారు.

**NSD**

**--------------------------**

**FAST TAG- ANNUAL PASS**

జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్‌వేలపై సులభమైన, పొదుపుతో కూడిన ప్రయాణాన్ని అందించడంలో **FAST TAG- వార్షిక PASS** కు ప్రైవేట్ వాహన యజమానుల నుండి ఆదరణ పెరుగుతోందని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ Pass కోటి జారీ మైలురాయిని దాటిందని దీనివల్ల తరచుగా ఫాస్టాగ్ రీచార్జ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదని, 3,075 రూపాయల ఒకేసారి రుసుము చెల్లించి ఒక సంవత్సరం పాటు లేదా 200 టోల్ ప్లాజా క్రాసింగ్‌ల వరకు దీనిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

**NSD**

**--------------------------**

**IMD-WEATHER**

అండమాన్ నికోబార్ దీవులు, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్, గోవా , ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

**--------------------------**

**ASIAN GAMES 2026**

ఆసియా క్రీడల్లో మహిళల ట్రాప్ వ్యక్తిగత విభాగంలో షూటర్‌గా నీరు ధండా స్వర్ణ పతకం సాధించారు. అంతకుముందు, ఆమె ఆశిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కలిసి మహిళల ట్రాప్ టీమ్ విభాగంలో భారత్‌కు రజత పతకాన్ని అందించారు. చైనా 346 పాయింట్లతో స్వర్ణ పతకం సాధించించగా,325 పాయింట్లతో కువైట్ కాంస్యం గెలుచుకుంది . అథ్లెటిక్స్ విభాగంలో పురుషుల జావెలిన్ త్రోలో భారత్ డబుల్ పోడియం సాధించింది. యశ్‌వీర్ సింగ్ 85.72 మీటర్ల తో రజతం గెలుచుకోగా, రోహిత్ యాదవ్ 84.35 మీటర్లతో కాంస్యం సాధించారు.

**NSD**

**--------------------------**

**SJ MP-I 29.09.2026**

**GREEN HIGHWAYS**

The Government has said that the country's National Highway network has grown by nearly 61 percent, to over one lakh 46 thousand kilometers in March this year from over 91 thousand kilometre in 2014. This rapid development has strengthened connectivity, improved access to markets and supported faster movement of people and goods. The greening of India's National Highway network is guided by the Green Highways (Plantation, Transplantation, Beautification and Maintenance) Policy, 2015. The Policy was formulated to evolve a framework for plantation along National Highways and reduce the impact of air pollution and dust, meanwhile creating employment opportunities for local people.

**<><>RISHU/0744 HRS**

**GAURAV DP-I 29.09.2026**

**PM-SANSKRIT QUOTE**

Prime Minister Narendra Modi today highlighted the six qualities in a person - diligence, courage, patience, capacity for action, knowledge and valour. Sharing a Sanskrit quote, Mr Modi said that divine assistance comes to the aid of those who possess these qualities.

**<><>SAUMYA/DIPENDRA/1012 HRS**

**NADDA-HEART DAY**

Today is World Heart Day. The day is observed every year on 29th of September to raise public awareness about cardiovascular diseases, their prevention and their global impact. In a social media post, Union Health and Family Welfare Minister JP Nadda has said that the day reminds people to recognise warning signs, adopt healthy lifestyle practices, manage risk factors and seek timely care. The Minister also renewed his commitment to protecting heart health and preventing cardiovascular diseases. He informed that the theme this year is Don’t Miss a Beat.

**<><>RISHU/0950 HRS**

**GAURAV DP-I 29.09.2026**

**SONOWAL-PARADIP PORT**

Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal has hailed the Paradip Port Team's efforts for its swift joint rescue and execution following a major maritime incident involving a Belize-flagged chemical tanker MT Seagull 9, near Odisha’s Paradip coast. In a social media post, Mr Sonowal said that India's Ports are committed to ensuring absolute maritime safety and environmental protection at all times. The Defence Ministry has informed that the vessel was carrying nearly nine thousand metric tonnes of palm oil with 23 crew members onboard. The vessel issued an urgent distress call on Sunday morning following main engine failure and rapid flooding of a ballast tank, resulting in a dangerous tilt.

**<><>SAUMYA/AMAN/1033 HRS**

**SJ MP-I 29/09/2026**

**SC-CBSE**

The Supreme Court has directed the Centre and the Central Board of Secondary Education (CBSE) to consider extending to the current Class 6 students the exemption from the three-language framework that has been granted to students of Class 7.

A bench comprising Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and V Mohana asked Solicitor General Tushar Mehta and Additional Solicitor General Aishwarya Bhati, appearing for the Centre and the CBSE, to grant the

same relaxation granted to students of Classes 7, 8 and 9 to students of Class 6 this year.

On September 17, the top court had asked the CBSE to consider implementing its policy mandating the study of three languages, including two native Indian languages, for Class 6 students from the next academic session starting 2027.

According to CBSE's statement, the current batches studying in Classes 7, 8 and 9 would not be required to give board examination in third language when they progress to Class 10.

The Solicitor General has submitted that about 99 per cent of schools have adopted the third-language policy and have been provided the necessary facilities, and only about 1.2 per cent of the schools have not.

During the hearing, the Centre, however, maintained that it was not inclined to exempt the current Class 6 batch from the policy and said students should pursue the new language framework from the current academic year itself.

The solicitor general told the bench that the latest data showed that implementation-related difficulties affected only about 1.2 per cent of CBSE-affiliated schools.

According to the Centre, nearly 99 per cent of schools had adopted the third-language policy and had the necessary facilities.

Justice Bagchi suggested that the implementation for students who are already in Class 6 could be deferred, allowing the CBSE additional time to put the required infrastructure in place.

The dispute relates to the CBSE's decision to align its scheme of studies with the National Education Policy, 2020 and the National Curriculum Framework for School Education, 2023. Under the framework, students are required to study three languages, with at least two being categorised as Indian.

**SANJEEV/ PTI/0649/HRS**

**GAURAV DP-1 29.09.2026**

**BJP- MEETING**

BJP National President Nitin Nabin is charing a meeting of state

in-charges and co-in-charges at party's headquarter at New Delhi. The meeting is the first gathering of the party's state in-charges and co-in-charges following the recent organisational appointments. The meeting will be attended by all state in-charges and co-in-charges and is expected to focus on the party's organisational priorities.

**<><>AMAN/1104 HRS**

**GAURAV DP-II**

**29.09.2026**

**ASIAN GAMES 2026**

In the Women's Trap Team event at the Asian Games 2026, Indian shooters Neeru Dhanda, Aashima Ahlawat and Manisha Keer have won silver medal. The Indian trio finished with a combined score of 328 points to secure the silver, finishing three points ahead of Kuwait, who took bronze with 325. China won the gold medal with a score of 346. Neeru Dhanda was India's top performer with a score of 118 out of 125, while Aashima and Manisha contributed 106 and 104, respectively. Neeru also finished joint-top in the individual qualifying round alongside Qatar's Ray Bassil and will compete in the individual final later today.

In athletics, India secured a double podium finish in the men's javelin throw. Yashvir Singh won the silver medal with a personal-best effort of 85.72 metres, while Rohit Yadav claimed bronze with a throw of 84.35 metres.

In the men's long jump, Sreeshankar Murali secured the silver medal with a best effort of 8.07 metres. Gulveer Singh also added another silver to his tally after finishing runner-up in the men's 1,500 metres. He had earlier won silver in the men's 10,000 metres.

In shooting, Esha Singh won silver in the women's 25-metre pistol individual event. The 21-year-old Indian shooter finished second with a score of 38 points.

Parul Chaudhary secured her second bronze medal of the Games in the women's 5,000 metres, having earlier finished third in the women's 3,000-metre steeplechase.

The silver added to India's medal tally at the ongoing Asian Games, with the country currently placed 12th with 46 medals, including four gold, 21 silver and 21 bronze.

**VISHAL/ANI/1105 hrs**

**GAURAV DP-I 29.09.2026**

**SHEKHAWAT-UNESCO TENATIVE LIST**

Five new sites and serial and transnational proposals have been included in India's UNESCO Tentative List, increasing India's count to 78. The newly added sites include the Buddhist murals of Bagh Cave Paintings, Group of Temples of the Chambal Valley, the Gupta era Udaigiri Caves, the tribal legacy of Ginnorgarh and the sites of Satyagraha. In a social media post, Union Minister of Culture and Tourism Gajendra Singh Shekhawat said that these additions reflect the extraordinary diversity of India's heritage. Mr Shekhawat said that this progress reflects Prime Minister Narendra Modi's vision to preserve, protect and showcase India's civilisational heritage on the global stage.

**<><>SAUMYA/AKSHIT/1144 HRS**

**GAURAV DP-I 29.09.26**

**BHUPENDRA-PRAMAAN**

Minister of Environment, Forest and climate Change, Bhupendra Yadav today bestowed maiden PRAMAAN certificates to Andhra Pradesh Forest Development Corporation (APFDC). PRAMAAN is a nationally accepted, credible, and transparent framework for certification of forests, wood and non-timber forest products with the mission to promote linkages to domestic and international markets for certified forests and agroforestry products. Addressing the event, the minister said that the Certificate which comes under the Indian Forest and Wood Certification Scheme aims to be a vital instrument to meet emerging Global Requirements for Responsible Deforestation free Timber Sourcing and Livelihood Generation. He also highlighted its accreditation architecture, benchmarked against international certification frameworks. The PRAMAAN certification was organised by the Indian Institute of Forest Management (IIFM), Bhopal.

**<><><><>ABHINAV/AMAN 1209 HRS**

**GAURAV DP-II 29.09.2026**

**REV. ASIAN GAMES 2026**

In the Asian Games 2026, Neeru Dhanda has made history by becoming first Indian shooter to win gold medal in the women's trap individual event.

This was after she carried India to a silver medal in the women's trap team event with Aashima Ahlawat and Manisha Keer. The Indian trio finished with a combined score of 328 points to secure the silver, finishing three points ahead of Kuwait, who took bronze with 325. China won the gold medal with a score of 346.

**SJ::SUMIT MP-I 29.09.2026**

**INDIAN NAVY- CONFERENCE**

Indian Navy will host second edition of commanders' conference 2026 in New Delhi from today. Ministry of Defence said that the three day conference will provide an avenue for senior naval leadership, including outstation Operational and Area Commanders. It will undertake a comprehensive review of operational preparedness at the military-strategic level and engage with senior government functionaries through an institutionalised mechanism. The Ministry said that the conference will be pivotal in underscoring Indian Navy's contribution towards safeguarding India's maritime interests, including Security of Energy amidst the ongoing conflicts in West Asia. On the Opening Day of the conference, Defence Minister Rajnath Singh will share his vision and guidance on national maritime perspectives and expectations from Indian Navy. The Chief of the Defence Staff and the Chief of the Army Staff will also engage with Naval Commanders to foster tri-Services synergy and integration.

**<<<>>>CB/SHIVANG/PRIYA/0505**